క్లుప్తంగా

8న అచ్చవెల్లి గంగమ్మ ఆలయ వార్షికోత్సవం

పులివెందుల రూరల్ : పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి గ్రామ సమీపంలో వెలసిన అచ్చవెల్లి గంగమ్మ ఆలయ వార్షికోత్సవం ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సోమవారం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా అచ్చవెల్లి చెక్కభజన బృందం వారిచే చెక్కభజన, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. కడ, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు.

వలంటీర్ల రాజీనామాలు

సింహాద్రిపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకునేందుకు మేము కూడా సిద్ధమని తెలపడానికి మండలంలోని వలంటీర్లు రాజీనామాలు చేస్తున్నారు. సోమవారం గురిజాల, అంకాలమ్మగూడూరు, కసునూరు గ్రామాల వలంటీర్లు తమ రాజీనామాలను ఎంపీడీఓ సల్మాన్‌రాజ్‌కు అందజేశారు.

సమస్యాత్మక గ్రామాలపై దృష్టి



వివిధ వర్గాలకు చెందిన నాయకులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై కృష్ణయ్య

లింగాల : జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు లింగాల మండలంలోని పెద్దకుడాల, బోనాల, లోపట్నూతల, కోమన్నూతల గ్రామాల్లో సోమవారం ఎస్‌ఐ బీవీ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఆయా గ్రామాల్లోని వర్గాల నాయకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. వచ్చే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యమని తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ కోసం సిద్ధం కిట్లు పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వరప్రసాద్

పులివెందుల టౌన్ : ఇంటింటికి నవరత్నాలు, మేనిఫెస్టో అందజేసి ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్ క్యాంపెయినర్ ప్రచారం కోసం సోమవారం జగన్‌కోసం సిద్ధం కిట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లై డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిల చేతుల మీదుగా కిట్లను 4వ వార్డు పరిధిలోని బూత్ కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్‌కమిటీ పార్నపల్లి కిషోర్, హరి, ప్రసాద్, ప్రశాంత్, విష్ణు, భారత్, చాంద్‌బాషా, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి మద్దతు



మాట్లాడుతున్న సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు అభిమానులు

పులివెందుల టౌన్ : పులివెందుల నియోజకవర్గ సూపర్‌స్టార్ కృష్ణ, ప్రిన్స్ మహేష్‌బాబు అభిమాన సంఘం నాయకులు వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపారు. సోమవారం పులివెందులలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగుల వీరాంజనేయుల సమక్షంలో సూర్యనారాయణ, చంద్ర, యనమల కిట్టు, వెంకటస్వామి, శ్రీరాములు, మహేష్‌బాబు యూత్ నాయకులు మాపీరా, నవీన్, రామాంజనేయులు విలేకరులతో మాట్లాడారు. మా అభిమాన నాయకుడు కృష్ణకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంటే ఎనలేని అభిమానమని, అలాగే మహేష్‌బాబుకి కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే అభిమానమన్నారు.

పరిశోధక విద్యార్థికి డాక్టరేట్



ప్రవీణ్‌కుమార్

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ పరిశోధక విద్యార్థి పసుపుల ప్రవీణ్ కుమార్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్డీ) డిగ్రీ అవార్డు వైవీయూ ప్రదానం చేసింది. ఆ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో 'ఎలైట్ అథ్లెట్లలో కుడి, ఎడమ జఠరికల నిర్మాణ, క్రియాత్మక వైవిధ్యాలపై శాస్త్రీయ పరిశోధన' అన్న అంశంపై ఈయన చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది.

శిల్పారామం..

అభివృద్ధి ధామం

- రూ.14.04కోట్ల నిధులతో నూతన హంగులు
- కొత్తగా క్యాష్‌కేడ్ మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు

పులివెందుల టౌన్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల రోడ్డు సమీపంలో ఉన్న శిల్పారామం ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంది. పులివెందుల ప్రాంత అభివృద్ధిలో భాగంగా శిల్పారామంపై ప్రత్యేక దృష్టిపెట్టి రూ.14.04కోట్ల నిధులతో నూతన హంగులు కల్పించారు. ప్రభుత్వం ద్వారా రూ.9.50కోట్లు, మిగిలిన నిధులను పాడా ద్వారా మంజూరు చేసి అత్యంత సుందరీకరణగా తీర్చిదిద్దారు. 2009లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పులివెందులలో శిల్పారామాన్ని ప్రారంభించారు. ఆ సమయంలో ప్రవేశద్వారం, చేతివృత్తి కళాకారుల దుకాణాలు, పిల్లల ఆటస్థలం, బోటింగ్, సాంస్కృతిక కళావేదిక, పచ్చిక బయళ్లు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పులివెందుల శిల్పారామాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

ఆహ్లాదం.. ఆనందం

శిల్పారామంలో ప్రత్యేక ఆకర్షణగా ముఖద్వారంలో వైఎస్సార్ ధ్యానవిగ్రహం ఏర్పాటు చేశారు. ఫలహార శాలలు, కొత్తగా క్యాష్‌కేడ్ మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్, రోప్‌వేలు నిలువగా చిన్నారులకు ఆటస్థలం, జంపింగ్ రోప్స్, జిప్‌వే, గజీబులు, పచ్చని బయళ్లు, నూతన మరుగుదొడ్లు, జలపాతాలతో ఫౌంటెన్‌లు, కొండపైన వైఎస్సార్ భారీ విగ్రహం ఏర్పాటు చేశారు. పార్టీజోన్, చుట్టూ బ్యాలెన్స్ కాంపౌండ్ నిర్మించారు.ప్రజలకు ఆహ్లాదం, ఆనందాన్ని పంచుతోంది. సందర్శకుల తాకిడి గణనీయంగా పెరుగుతోంది. జిల్లాలో ఎక్కడాలేని విధంగా పులివెందుల శిల్పారామాన్ని సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశారు.



శిల్పారామం డ్రోన్ వ్యూ



ఆకర్షణీయంగా గజీబులు



శిల్పారామం ముఖద్వారం



క్యాస్‌కేడ్ మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్, కొండపై వైఎస్సార్ విగ్రహం



పచ్చని బయళ్లు



చిన్నారుల ఆటస్థలం



మ్యూజికల్ ఫౌంటెన్

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవండి



వేములలో ఓటు అభ్యర్థిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి సాంబశివారెడ్డి



వేంపల్లె: ఓటు అభ్యర్థిస్తున్న యువరాజ్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, తదితరులు



ఓట్లు అభ్యర్థిస్తున్న వీరశివారెడ్డి, సతీష్‌రెడ్డిలు

వేముల: రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని వేల్పుల మెయిన్‌రోడ్డు కాలనీ, వేముల జగనన్న కాలనీ, ఇమామ్‌సాబ్ కొట్టాలలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ లింగాల ఉషారాణి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి పేదవాడు ఉన్నత చదువులు చదివినప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందనే విద్యాసంస్కరణలు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మంచి జరిగిందని, అలాంటి ప్రభుత్వానికి అండగా నిలవాలని అభ్యర్థించారు. సచివాలయాల ద్వారా అర్హులను గుర్తించి సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాబ్జాన్, సర్పంచ్ నిర్మల, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, రవి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

వేంపల్లె : ప్రజల సంక్షేమం వారి ఆయురారోగ్యాల కోసం ఆలోచన చేసిన వ్యక్తి ఈ రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారంటే అది కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వైఎస్సార్‌సీపీ నాయకులు యువరాజ్‌రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లె పట్టణ పరిధిలోని రాజీవ్‌కాలనీ, టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కాలనీలోని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. జగనన్న ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు చేస్తున్నారని, వాటిని నమ్మవద్దన్నారు. జగనన్న పాలనలో అందరి సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని పేర్కొన్నారు. లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు, పట్టాలు అందించడమే కాక పరిపాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి పులివెందుల నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తుషార్ నాగిరెడ్డి, షామీర్, మోహన్‌పవార్, కటిక చంద్రశేఖర్, రవికుమార్, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

సింహాద్రిపురం : సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు వీరశివారెడ్డి, దినేష్‌రెడ్డి, సతీష్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కోరగుంటపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలన్నారు. కూటమి మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అంతకుముందు గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, నర్రోత్తమరెడ్డి, పవన్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, సిలార్, అశోక్, కిషోర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, జయకుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బాలఅంకయ్య, గంగాధర, రవి, గోపాల్‌రెడ్డి, ఆటో మాబు, చిన్న ఖాజా, రహమతుల్లా, శ్రీనాథ్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, అమీర్, మస్తాన్, డిష్ గంగాధర, అల్లా రామ్మోహన్, సుధీర్, ఆలు, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డిలను గెలిపించాలని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదరావు పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం ఆయన మండల యూత్‌కన్వీనర్ రామాంజనేయరెడ్డి,సర్పంచ్ శంకర్ రెడ్డిలతో కలసి రాజుపల్లె పంచాయతీ పరిదిలోని మల్లప్ప గారి పల్లె, నక్కలదిన్నె పల్లెల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బం గా వారు జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని కోరారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగిరెడ్డి, ఆంజనేయులు ఆచారి,గంగిరెడ్డి,వాసుదేవరెడ్డి,రమణారెడ్డి,తోపాటు గ్రాస్థులు పాల్గొన్నారు.



మల్లప్పగారిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రసాదరావు, రామాంజనేయరెడ్డి

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



నందిమండలం రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

పెండ్లిమర్రి : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి.. మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పెండ్లిమర్రి మండలంలోని భారీ బైకు ర్యాలీ చేసి, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పరుగులు పెట్టాలంటే త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

15న వేలంపాట

కడప కల్చరల్ : కడప నగరం మోచంపేటలోని శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయంలోని మండపాన్ని సంవత్సరంపాటు లీజుకు ఇచ్చేందుకు ఈనెల 15న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కడప గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి ఎ.శ్రీధర్ తెలిపారు. వచ్చే సంవత్సరం మే 15 వరకు లీజుకు ఇచ్చేందుకు ఆలయ మండపంలో దేవదాయ ధర్మదాయ అధికారుల సమక్షంలో ఉదయం 10 గంటలకు బహిరంగవేలం వేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు ఆలయంలో సంప్రదించాలన్నారు.


మెగా రక్తదానం శిబిరం

కడప ఎడ్యుకేషన్ : కందుల విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి (నాని) పుట్టిన రోజును పురస్కరించుకుని సోమవారం రిమ్స్ వద్ద కేఎస్‌ఆర్‌ఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మెగా రక్తదానం శిబిరంలో కళాశాలకు చెందిన 55 మంది కళాశాల సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో 55 మంది కళాశాలకు చెందిన విద్యార్థులతోపాటు అధ్యాపకులు రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నాగరాజు, పీడీ వంశీనాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఓటు హక్కు వినియోగించుకున్న పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్

పులివెందుల రూరల్ : సార్వత్రిక ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు, ఫొటోగ్రాఫర్లకు, అంగన్వాడీలకు సోమవారం పట్టణంలోని అహోబిలాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. 544మంది ఓటర్లు ఉండగా 483 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఓటు వేసేందుకు వచ్చిన అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల వద్ద అధికారులు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వినోద్‌కుమార్, సీఐ శంకర్‌రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం డీఎస్పీ వినోద్‌కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న డీఎస్పీ వినోద్‌కుమార్

పులివెందుల నియోజకవర్గంలోని ఓటింగ్‌కు సంబంధించి లింగాల, తొండూరు, చక్రాయపేట, సింహాద్రిపురం, పులివెందుల మండలాల్లో 126 మంది వృద్ధులను ఓటింగ్‌కు అర్హులుగా గుర్తించి వారికి సోమవారం ఓటింగ్ ఏర్పాటు చేసి ఆ టీములను వారి ఇళ్లకు వెళ్లి ఓటు వేయించడం జరిగిందన్నారు. ఓటు హక్కు వినియోగించుకోని వారు ఎవరైనా ఉంటే 7, 8 తేదీల్లో కూడా వినియోగించుకోవచ్చన్నారు.

ఓటింగ్ సరళి పరిశీలన

పట్టణంలోని అహోబిలాపురం ప్రభుత్వ పాఠశాలలో రెండోరోజు పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్ సరళిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బావమరిది డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి పరిశీలించారు. అలాగే ఆర్ఓ వెంకటేశులు కూడా ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలించారు.